





www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

నల్లగొండ,ఫిబ్రవరి13 రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్‌జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలోశ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్‌ను గెలిపించుకున్నారు.


SATURDAY 14TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 313 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 14 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 313 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

- అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ పాగా
- 64 మున్సిపాలిటీలతో ముందంజ
- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్‌ఎస్
- 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

హైదరాబాద్,ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్)తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్‌ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంల

మిగతా 2వ పేజిలో..



## మున్సిపోల్స్‌లో భారీ విజయం

సిఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన

2



## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

- 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు
- ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్

నిజామాబాద్,ఫిబ్రవరి 13(అక్షరం న్యూస్) తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు

మిగతా 2వ పేజిలో..

## ప్రజాభిమానమే విజయానికి కారణం

- అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా ఫలితాలపై సిఎం రేవంత్ స్పందన



హైదరాబాద్,ఫిబ్రవరి13 తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలన

మిగతా 2వ పేజిలో..

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం



- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్‌ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కెటిఆర్

2వ పేజిలో..



## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

- వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం

గద్వాల,ఫిబ్రవరి13 తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట కవిత

మిగతా 2వ పేజిలో..

## ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

### రోడ్డుప్రమాద బాధితుల కోసం పిఎం రావత్ పథకం ప్రారంభం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13 ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు

మిగతా 2వ పేజిలో..



## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

- ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు

2వ పేజిలో..

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

- 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యం
- ప్రజల విశ్వాసానాకి ఈ ఫలితాలే నిదర్శనం
- గాంధీభవన్‌లో మీడియాతో భట్టి, జూపల్లి

హైదరాబాద్,ఫిబ్రవరి13 మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. ఓట్లు వేసి విజయం వైపు నడిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించి రాష్ట్ర ప్రజలు గెలిపించారన్నారు. ప్రతిపక్ష

మిగతా 2వ పేజిలో..

# మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

➤ మొదటి పేజీ తరువాయి

ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరపున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

# ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

➤ మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఆరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజమాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్దిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజమాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు .

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

- ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు

హైదరాబాద్,ఫిబ్రవరి13 మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

# ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

➤ మొదటి పేజీ తరువాయి

వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశిరచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# మున్సిపోల్స్‌లో భారీ విజయం

## సిఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

# ప్రజాభిమానమే విజయానికి కారణం

➤ మొదటి పేజీ తరువాయి

ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

## కొత్తగూడెంలో హంగ్ పరిస్థితి

### సిపిఐకి ఓపెన్‌గా మద్దతు తెలిపిన కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి13 కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. కొత్తగూడెంలో మాతో కలిసొస్తె సీపీఐకి అన్ కండిషనల్ సపోర్ట్ చేస్తామని కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గానూ సీపీఐకి 22, కాంగ్రెస్‌కు 22, బీఆర్ఎస్‌కు 8, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెరో స్థానం దక్కింది. మిగతా ఆరు చోట్ల ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇప్పుడు మేయర్ పదవి దక్కాలంటే సీపీఐకి ఇంకా 9 స్థానాలు అవసరం. ఎమ్మెల్యే కూనమనేని ఎక్స్ ఆఫీసియో ఓటుతో పాటు బీఆర్ఎస్ 8 ఓట్లు కలిస్తే కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి దక్కే అవకాశముంది. ఇవాళ సింగరేణిని కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడిని అడ్డుకోవడంలో మాతో కలిసొస్తే సీపీఐకి మద్దతిస్తామని కేటీఆర్ అన్నారు. ఇవాళ సింగరేణిలో దోపిడీ జరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పట్టించుకోవట్లేదు. అంటే ఈ రెండు పార్టీలు కలిసే సింగరేణిని దోచుకుంటున్నాయి. సింగరేణిలో జరుగుతున్న స్కాంలు, దుర్మార్గాలకు అడ్డు కట్ట వేయాలంటే మేం సీపీఐతో కలిసొస్తామని కూనమనేనికి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

➤ మొదటి పేజీ తరువాయి

పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు ఎన్ని చెప్పినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు ప్రచారం చేశారని ఆగ్రహించారు భట్టి. ప్రజలు అన్ని అంశాలు గమనించారు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయం అందించారని చెప్పుకొచ్చారు. గెలుపుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. 16 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని.. స్వతంత్ర అభ్యర్థులు సైతం కాంగ్రెస్ వైపే వస్తున్నారని చెప్పారు. హస్తం పార్టీకే వారంతా మద్దుతు ఇస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ సమాచారం ప్రకారం 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు. రెండు, మూడు దశాబ్దాల్లో భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారని చెప్పుకొచ్చారు. 5 కార్పొరేషన్లలోనూ గెలిచామని.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మీడియాలో కనపడేందుకు మాత్రమే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్టి విజయమన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే తీర్పును ఇవ్వబోతున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని తెలిపారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలకు 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

### ఫలితాలపై హరీష్ రావు వ్యాఖ్య

హైదరాబాద్,ఫిబ్రవరి13 ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని పార్టీ నేత హరీస్ రావు అన్నారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. ప్లలె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి.

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

➤ మొదటి పేజీ తరువాయి

ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పోరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

హైదరాబాద్,ఫిబ్రవరి13 మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాదారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷-లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

## ఆంగ్లం భాష సృజనాత్మక పోటీలు విద్యార్థుల ఆంగ్లం భాషాభివృద్ధి కి తోడ్పడతాయి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం**

భారతదేశ స్వాతంత్ర్య సమరయోధురాలు , ఆంగ్ల భాష కోవిదురాలు, కవయిత్రి. 'భారత కోకిల' సరోజిని నాయుడు జన్మదినమును పురస్కరించుకొని స్థానిక ఎన్ . టి.పి.సి. అన్నపూర్ణ కాలని, రామగుండం మండలం లోని ప్రాథమికోన్నత పాఠశాల దుర్గయ్యపల్లె లో ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్" ఎల్టా " ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇంగ్లీషు లాంగ్వేజ్ డే వేడుకలకు జిల్లా విద్యాధికారి శ్రీమతి జి. శారద హాజరయ్యి, సరోజినీ నాయుడు ఫోటోకు పూలమాల అలంకరించారు. పాఠశాల ఆంగ్లం సబ్జెక్ స్కూల్ అసిస్టెంట్ గడ్డం జగదీశ్వర్ ఆధ్వర్యంలో నెలకొల్పిన " " ఇంగ్లీషు లాంగ్వేజ్ ల్యాబ్" ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆంగ్లం సబ్జెక్ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, సీనియర్ రిసోర్స్ పర్సన్ గా, డిజిటల్ లెసన్ ప్రెజెంటర్ గా సేవలందిస్తున్న జగదీశ్వర్ ను అభినందించారు.విద్యార్థులకు ఆంగ్లం కమ్యూనికేటివ్ స్కిల్స్ డెవలప్మెంట్ కోసం " ఇంగ్లీషు క్లబ్ " ( లాంగ్వేజ్ ల్యాబ్ ) ప్రారంభించారు.

ఆంగ్లం పాఠ్యాంశాల స్కిట్స్ ( చిన్న నాటికలు ) క్విజ్, పద్యాల పఠనం, స్పెల్ విజార్డ్, ఆంగ్లం టాలెంట్ టెస్ట్, సంభాషణలు, కథలు చెప్పడం , డ్రాయింగ్, భాషా క్రీడలు , వ్యాస రచన , ఉపన్యాసాలు , విద్యార్థులచే తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన, ( 150 ఆంగ్లంలోని వివిధ రకాలైన యాక్టివిటీ కార్డ్స్ ) ప్రదర్శనలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి శ్రీమతి జి. శారద, ఏ.ఎం.ఓ. డాక్టర్ పి.ఎం. షేక్ విజేతలకు ఆంగ్లం సబ్జెక్ స్కూల్ అసిస్టెంట్ గడ్డం జగదీశ్వర్ తన స్వంత ఖర్చులతో రూపాయలు 4000 ( నాలుగు వేలు ) విలువగల ఆంగ్లం డిక్షనరీస్ లను బహుమతులు ప్రధానం చేసినట్లు

హెచ్ .ఎం. రేణుక తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు సాదిక్ పాషా, అనిత, బేబీ రాణి, సరస్వతి, పద్మ, ప్రశాంతి పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో నోబెల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ....

### - బొబ్బిలి శ్రీ ధర్మతేజ్ కు గోల్డ్ మెడల్

పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 11 అక్షరం న్యూస్;

ఈనెల 8వ హైదరాబాదులోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఐదవ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో పెద్దపెల్లి జిల్లా పెద్దకలువలోని నోబెల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించారు. వీరిలో బొబ్బిలి శ్రీ ధర్మతేజ్ బంగారు పతకం సాధించగా,
వెంకటేష్, రాహుల్ శ్రీహాన్ జస్వంత్, మహేష్, హర్షణ్ వెంకట్ రమణ లు వెండి పథకాలు సాధించారు. వీరిని నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ మోహన్ రాజా, కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్ అభినందించారు.



ఎన్టీపీసీ రామగుండంలో జ్యోతిక వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
ఫిబ్రవరి 28న పోలింగ్ -- 6 పదవులకు ఎన్నికలు
జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టీపీసీ రామగుండం పరిధిలోని జ్యోతిక వెల్ఫేర్ అసోసియేషన్ 2026--2028 కాలానికి నిర్వహించనున్న ఎన్నికల షెడ్యూల్‌ను ఫిబ్రవరి 7న అధికారికంగా విడుదల చేశారు. ఈ ఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్గా ముదుగుల శ్రీనివాస్, ఎన్నికల అధికారులుగా రింకు గుప్త కే మహేంద్ర కుమార్ ను నియమించారు. వారు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు.
ఈ ఎన్నికలు ఫిబ్రవరి 28 (శనివారం)న నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనుండగా, అదే రోజు సాయంత్రం 6 గంటల అనంతరం ఫలితాలు ప్రకటించనున్నారు.
ఈ ఎన్నికల్లో మొత్తం ఆరు పదవులకు పోటీ జరగనుంది. అవి:
కార్యదర్శి -- 1 పోస్టు
సంయుక్త కార్యదర్శి -- 1 పోస్టు
ఉపాధ్యక్షుడు -- 1 పోస్టు
కమిటీ సభ్యులు -- 3 పోస్టులు
ఎన్నికల షెడ్యూల్ వివరాలు:
నామినేషన్ల జారీ: ఫిబ్రవరి 20 నుంచి 22 వరకు (సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు)
నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: ఫిబ్రవరి 23 (రాత్రి 8 గంటల వరకు)
చెల్లుబాటు అయ్యే నామినేషన్ల ప్రకటన: ఫిబ్రవరి 24 రాత్రి 8 గంటలకు
నామినేషన్ల ఉపసంహరణ: ఫిబ్రవరి 25 (సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు)
తుది పోటీదారుల జాబితా ప్రదర్శన: ఫిబ్రవరి 25 రాత్రి 8.15కు
అభ్యర్థులతో సమావేశం: ఫిబ్రవరి 25 రాత్రి 8.30కు
అన్ని ఎన్నికల కార్యక్రమాలు జ్యోతిక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలోనే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.
సాధారణ మార్గదర్శకాల ప్రకారం, పోటీదారులు మరియు ఓటర్లు ఎన్టీపీసీ రామగుండం--తెలంగాణ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులై ఉండాలని, అలాగే జ్యోతిక క్లబ్ సభ్యులుగా నమోదై ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి సభ్యుడు ఒకే ఒక పదవికి మాత్రమే పోటీ చేయాల్సి ఉంటుందని ఎన్నికల కమిటీ పేర్కొంది.
ఈ నేపథ్యంలో జ్యోతిక క్లబ్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సభ్యుల్లో ఉత్సాహం నెలకొంది.

## సమాజ అభివృద్ధిలో విద్యే మౌలిక శక్తిగా నిలుస్తుంది

### ఐజేయూ ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ





మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఫిబ్రవరి 13(అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని
సమాజ అభివృద్ధిలో విద్యే మౌలిక శక్తిగా నిలుస్తుంది అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే ( ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు...శుక్రవారం నాడు కొత్తగూడ మండల ఐజేయూ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడ మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఐజేయూ కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్.కె. సల్మాన్ పాషా అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు నెల్లుట్ల భాస్కర్, ట్రైబల్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ,గూడూరు మండలం అధ్యక్షులు యకంబ్రం,జిల్లా నాయకులు కరుణాకరరెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరైనారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ
విద్య అనేది వ్యక్తి జీవితాన్నే కాదు, సమాజ భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని తెలిపారు. ఉపాధ్యాయులు ఎటువంటి స్వార్థం లేకుండా విద్యార్థుల కోసం తమ జీవితాలను అంకితం చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో చదువుకుంటే తప్పకుండా విజయ శిఖరాలను చేరుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు విద్యార్థుల అవసరాలను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన సామగ్రిని అందించడం జర్నలిస్ట్ సంఘం సేవాభావానికి నిదర్శనమని,,, ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చదువుపై మరింత దృష్టి పెట్టేలా ప్రోత్సహించిందని మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ అభినందించారు సమాజానికి వార్తలు అందించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు వెలుగు చూపే కార్యక్రమాలు చేపడుతూ టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంస్థ ఆదర్శంగా నిలుస్తోందని విద్యాభివృద్ధే లక్ష్యంగా జర్నలిస్టులు చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూట్ల భాస్కర్ ప్రశంసించారుఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసూ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, ఉబ్బని శ్రీహరి, దామెర అశోక్, బిక్షపతి, దేవేందర్, సుధాకర్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి 17వ వార్డు కౌన్సిలర్‌గా తోట ఫణిందర్



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 13 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 17వ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తోట ఫణిందర్ 670 ఓట్లతో విజయం సాధిచారు ఈ సందర్భంగా చందపల్లి పెద్దమ్మనగర్ వార్డు ప్రజలకు ధన్యవాదములు తెలిపారు వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తోట ఫణిందర్ తెలిపారు

## ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల గంగారం లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.







**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 13(అక్షరం న్యూస్)**

గంగారం మండల కేంద్రంలో ఉన్న ఆ(శమ బాలికల ఉన్నత
పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తీ కాంతారావు గారి పిలుపు మేరకు గెస్ట్ న్యాయ నిర్ణేతలు గా విచ్చేసిన ముడిగ రామచందర్, చుంచ శ్రీనివాస్ మరియు బర్ల రవి ఆయా పాత్రలు పోషించిన విద్యార్థులనుహైస్కూల్ స్థాయి లో ప్రథమ బహుమతి సిహెచ్ శివలింగంగా ద్వితీయ బహుమతి ఇ ఐశ్వర్య ప్రాథమిక స్థాయి లో ప్రథమ బహుమతి పి ఉదయ శ్రీ ద్వితీయ బహుమతి పి ఇందు
నాన్ టీచింగ్ స్థాయిలో ప్రథమ బహుమతి టి నందిని ద్వితీయ బహుమతి ఇ అంకిత
ఆఫీసర్స్ స్థాయిలో ప్రథమ బహుమతి డి రమ్య ద్వితీయ బహుమతి సిహెచ్ ఏంజెల్ గెలుపొందారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ
స్వయం పరిపాలన దినోత్సవం మీ యొక్క అనుభూతులు మీ నిజ జీవితంలో అనుభవిస్తారని ఆశిస్తున్నాను దానికి క్రమ శిక్షణ, నాయకత్వాలు, సహనం, పట్టుదల అనే మీరు అలవర్చుకోవాలి. అప్పుడే మీరు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు. ఉపాధ్యాయులుగా డాక్టర్లు గా, ఐ ఎం యస్ అధికారులుగా మీ నిజ జీవితంలో అనుభవిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ పాపారావు, యస్ యాకలక్ష్మి , యం రమేష్, ఆర్ రమేష్, ఇ క్రిష్ణయ్య ,జి యాకలక్ష్మి, డి సాంబయ్య, యం వీరాస్వామి, బండ సమ్మయ్య, యం సుధాకర్ మరియు పి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## వెబ్ కాస్టింగ్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసీ కార్యాలయం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ప్రతి దశను పర్యవేక్షిస్తూ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా లెక్కింపు జరుగుతున్నదని తెలిపారు. కౌంటింగ్ హాళ్లలో భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేయబడినట్లు, ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్లు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సుల సీల్స్ పరిశీలన, ఓట్ల లెక్కింపు, రౌండ్ వారీ ఫలితాల నమోదు వంటి అంశాలను జిల్లా స్థాయి నుండి నిరంతరం పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రక్రియ కొనసాగేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.


## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ఫిబ్రవరి 13**

జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎగిరిన అరుణపతాకం



## ఖంగుతిన్న కాంగ్రెస్
## సిపిఐ అగ్రస్థానం
## 8 స్థానాలు కైవసం చేసుకున్న బిఆర్ఎస్
## పనిచేయని అధికార ధనబలం
## ఆత్మగౌరవమే నెగ్గింది

**కొత్తగూడెం ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్)**

తొలిసారిగా ఏర్పడిన కొత్తగూడెం కార్పోరేషన్పై అరుణపతాకం ఎగిరింది. అహంకారం, అత్మగౌరవానికి నడుమ అత్యంత ఉత్కంఠ భరిత ఎన్నికల ఫలితాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. పాల్వంచలోని అనుబోస్ కాలేజీలో జరిగిన లెక్కింపు ప్రక్రియ మొదలైన క్షణం నుండి ఆఖరి నిమిషం వరకు ఫలితాలపై అంతా అత్రుతగా ఎదురు చూశారు. సిపిఐ 22 డివిజన్లలో విజయఢంకా మోగించింది. మరి కొన్ని స్థానాల్లో సిపిఐ అతి తక్కువ ఓట్ల తేడాతో ఓటమి పాలైంది. కాంగ్రెస్ 22, బిఆర్ఎస్ 08, స్వతంత్ర అభ్యర్థులు 06, సిపిఎం 01, బిజేపి 01 స్థానాల్లో విజయం సాధించాయి.

ఖంగుతిన్న కాంగ్రెస్

వెలువడిన ఫలితాలతో కాంగ్రెస్ పార్టీకి ఖంగుతున్నది. 35కి పైగా స్థానాల్లో విజం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసినప్పటికీ 22తో
సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అహంకారానికి ఆత్మగౌరవానికి నడుమ సాగిన ఉత్కంఠ భరిత ఎన్నికల్లో ఫలితాల్లో సిపిఐ విసిరిన పంజాకు కాంగ్రెస్ పార్టీ విలవిల్లాడిపోయింది. మంత్రితో పాటు ఎంపి, ఇతర రాష్ట్ర స్థాయి నాయకులను మోహరించినప్పటికీ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే కమ్యూనిస్టు పార్టీనే ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకున్నారు. సిపిఐ జాతీయకంట్రోల్ కమీషన్ చైర్మన్ డా.కె నారాయణతోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్పి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పార్టీ శ్రేణుల విజయం కోసం 60 డివిజన్ల వ్యాప్తంగా విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి అన్ని డివిజన్ల వ్యాప్తంగా ప్రజలు నీరాజనాలు పట్టారు. వార్డుల్లో ప్రజల నుండి వచ్చిన ఆదరణతోనే గెలుపు తీరాలు చేరడం ఖాయమని తేలిపోగా, శుక్రవారం వెలువడిన ఫలితాలు అందుకు నిలువెత్తు నిదర్శనగా నిలిచాయి. వీరికితోడుగా టిడిపి, దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఐఖ్యవేదిక ఈ విజయంలో పాల్పంచుకున్నాయి. అధికార, ధన బలంతో ఓట్లను కొనుగోలు చేయాలనే అధికార పార్టీ ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొడుతూ కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టారు. అహంకారానికి ఆత్మ గౌరవానికి సాగిన ఈ పోరులో ఆత్మగౌరవమే నెగ్గింది. 60 డివిజన్లలోఫలితాల వివరాలు ఇలా : సిపిఐ - 22, కాంగ్రెస్- 22, బిఆర్ఎస్- 08, స్వతంత్రులు - 06, సిపిఎం - 01, బిజేపి - 01 డివిజన్లను గెలుచుకున్నాయి.

# పర్యాటకులను ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్






**భద్రాచలం ఫిబ్రవరి 13(అక్షరం న్యూస్)**

ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పెయింటింగ్ చిత్రాలు పర్యాటకులకు ప్రతిబింబించేలా ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను విజ్ఞాన దర్శని వ్యవస్థాపక బృందం భద్రాచలం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించిన అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన దర్శని నేచురల్ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో జనవరి 27 నుండి ఫిబ్రవరి 28 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైజ్ఞానిక యాత్ర అని ప్రారంభించి దానిలో భాగంగా భద్రాచలం రావడం జరిగిందని, ముందుగా భద్రాచలం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి ఇక్కడ దర్శనీయ మ్యూజియం ఉందని తెలపడంతో రావడం జరిగిందని, మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల జీవన విధానాలు మరియు సాంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు గిరిజనుల పనిముట్లు పొందుపరిచిన కళాఖండాలు చాలా బాగున్నాయని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో మరియు ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు డీఎస్ఓ ప్రభాకర్ రావు, వీరాస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యం

## విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్






**భద్రాచలం ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్)**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థుల్లో ప్రకృతి, రాజ్యాంగం, సైంటిఫిక్ టెంపర్ పట్ల అవగాహన కోసం సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందిని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రజా శాస్త్రవేత్త ప్రకృతిని వైజ్ఞానిక దృక్పథాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో జనవరి 27 నుండి ఫిబ్రవరి 28 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విజ్ఞాన దర్శిని ది నెహ్రూ సెంటర్ మరియు నేచర్ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో ప్రకృతి వైజ్ఞానిక యాత్రని 27న సోమశిల లో ప్రారంభించి ఈ యాత్ర నేడు భద్రాద్రి జిల్లా భద్రాచలం రావటం సంతోషంగా ఉందని, ఈ రోజుల్లో విద్యార్థులకు సైంటిఫిక్ టెంపర్ ఉండటం లేదు. మనిషి విశ్వాంతరాల్లోకి ప్రయాణిస్తున్న మూడ నమ్మకాలు కూడా వెంటనే ప్రయాణిస్తున్నాయని, వీటిని వీడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రశ్నించడం,ఆలోచడం ద్వారా జ్ఞానం వస్తున్నాదని, తద్వారా నిర్ణయాలు తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ ఆశాల జాన్ మిల్టన్, బోటాని డిపార్మెంట్ నాగ సమీరా మరియు విజ్ఞాన దర్శిని నాయకులు రాజేశ్వరావు,వెంకట్ ఉలవల, సత్య, అప్పారావు, సత్యనారాయణ, పోలీస్ ప్రసాద్,కృష్ణ,విజయ్, డాక్టర్ ప్రసాద్ తో పాటు, కన్ను శరీర, అవయవ దాన ప్రోత్సాహస సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వర లింగం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16 వరకు 144 సెక్షన్ అమలు

## - జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 14(అక్షరం న్యూస్)**

జిఎస్లాలోని భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూర్ మున్సిపాలిటీలలో చైర్పర్సన్/వైస్ చైర్పర్సన్, పరోక్ష ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఈ నెల 16వ తేదీ వరకు జిల్లాలో సైసెక్షన్ కింద163 సహా వివిధ(144)అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.లంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో కఠినంగా అమలులో కొనసాగుతుందని ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు జాగ్రత్త లో భాగంగా సెక్షన్ 163ను సీఎం కుటుంబ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.సంబంధిత అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా ఏ ప్రజా లేదా ప్రైవేట్ ప్రదేశంలో ముగ్గురికి మించి వ్యక్తులు గుమికూడరాదని స్పష్టం చేశారు. అనధికార సమావేశాలు, శిబిరాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే విధంగా గుంపులు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.జిల్లాలోఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ప్రైవేట్ వాహనాలు, టూర్ వాహనాలు లేదా ఇతర మార్గాల ద్వారా ముందస్తు అనుమతి లేకుండా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు.ప్రజలు మరియు రాజకీయ నాయకులు ఎన్నికల నియమాలను గౌరవించి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.



## ప్రేమకు ప్రతీక
# వాలెంటైన్స్ డే

ఫిబ్రవరి 14 -- ప్రేమను వ్యక్తపరచుకునే,అనుబంధాలను మరింత బలపరిచే రోజు. ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వాలెంటైన్స్ డేను ఉత్సాహంగాజరుపుకుంటారు. ప్రేమికులు మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, గురువులు, సహచరులు ప్రతి ఒక్కరికి ప్రేమాభిమానాలు తెలియజేసే రోజు ఇదిగా మారింది.

**వాలెంటైన్స్ డే ఆవిర్భావం - ఒక చరిత్ర**

వాలెంటైన్స్ డే పేరు సైంట్ వాలెంటైన్ గారి పేరుమీద వచ్చింది.

రోమన్ చక్రవర్తి క్లాడియస్ యువ సైనికులు పెళ్లి చేసుకోవడం నిషేధించిన కాలంలో, ప్రేమికుల వివాహాలను రహస్యంగా నిర్వహించినందుకు సెంట్ వాలెంటైన్ను శిక్షించారని చరిత్ర చెబుతోంది. ప్రేమకు ప్రాధాన్యం ఇచ్చిన ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ ఫిబ్రవరి 14ను ప్రేమ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

**ప్రేమకు కొత్త అర్థాలు**

మునుపటి కాలంలో ఈ రోజు ప్రేమికులకే పరిమితమై ఉండేది. కానీ ఇప్పుడు ఈ రోజు---
తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత
స్నేహితుల పట్ల ఆప్యాయతగురువుల పట్ల గౌరవంసమాజానికి సేవ చేయాలనే సంకల్పంవంటి అనేక కోణాలను సంతరించుకుంది. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, ఆసుపత్రుల్లో పండ్లు పంపిణీ చేయడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.ప్రత్యేకంగా యువత ఈ రోజును ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటోంది. కాలేజీలు, పార్కులు, కేఫేలు, షాపింగ్ మాల్స్ ఎర్ర రంగు అలంకరణలతో కళకళలాడుతున్నాయి. ఎర్ర గులాబీలు, చాక్లెట్లు, గ్రీటింగ్ కార్డులు, చిన్న చిన్న బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ ప్రేమను వ్యక్తపరుస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రేమ సందేశాలు, ప్రత్యేక పోస్టులు వైరల్ అవుతున్నాయి.

**వ్యాపార రంగానికి ఊతం**

వాలెంటైన్స్ డే సందర్భంగా పూల దుకాణాలు, గిఫ్ట్ షాపులు, బేకరీలు, హోటళ్లు ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఎర్ర గులాబీలకు భారీ డిమాండ్ ఉంటుంది. కొన్నిచోట్ల పూల ధరలు కూడా పెరుగుతాయి.రెస్టారెంట్లు ప్రత్యేక కపుల్ ఆఫర్లు, ప్రత్యేక డిన్నర్ ప్యాకేజీలు ప్రకటిస్తూ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి.

**ప్రేమ -- సమాజానికి అవసరం**

ప్రపంచంలో వివిధ సమస్యలు, విభేదాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ప్రేమ, పరస్పర గౌరవం, సహనం ఉంటే సమాజం శాంతియుతంగా ఉంటుంది. వాలెంటైన్స్ డే మనకు ఈ సందేశాన్ని గుర్తు చేస్తుంది. ప్రేమ అనేది కేవలం ఇద్దరి మధ్యే కాకుండా -- కుటుంబం, సమాజం, దేశం పట్ల ఉన్న అనుబంధం కూడా.

**గ్రామీణ ప్రాంతాల్లో వేడుకలు**

ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువత ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకుంటోంది. కొంతమంది యువకులు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రేమను సమాజానికి అంకితం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రేమ సందేశాన్ని పంచుతున్నారు. ప్రేమ అనేది మనసుకు ఆనందాన్ని ఇచ్చే అమూల్యమైన భావం. ప్రేమతో మాట్లాడితే సమస్యలు తగ్గుతాయి, విభేదాలు కరుగుతాయి.
ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ముఖ్యమైన వ్యక్తులకు ప్రేమాభిమానాలు తెలియజేయాలి.
“ప్రేమే పరమధర్మం -- ప్రేమే జీవన సారం” అనే సందేశంతో ఫిబ్రవరి 14 ప్రత్యేకంగా నిలుస్తోంది.

యావత్ భారతదేశం మొత్తంలో ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 14 అనగానే ప్రేమికుల దినోత్సవం అని ఎంతో సంబరాలు జరుపుకునే ప్రేమ జంటలకు వినూత్నంగా వారి సాంప్రదాయబద్ధంగా జరుపుకునే దినోత్సవాన్ని పురస్కరించుకొని

టెడ్డీ డే...!

టెడ్డీబేర్నిబ్ఇష్టపడని వారెవరుంటారు. ఎవరైనా సరే టెడ్డీ బేర్ని చూడగానే మనసు పులకించిపోతుంది. అందుకే తనిని ఎంతో ప్రేమించే వారికి టెడ్డీ బేర్ని గిఫ్ట్గా ఇస్తారు. ఈ గిఫ్ట్ చాలాకాలం వరకూ గుర్తుండిపోతుంది. ఆ మధురక్షణాల్ని జ్ఞప్తికి తెస్తుంది.

ప్రామిస్ డే...!


ప్రేమికులు తమ ప్రేమను నిలుపుకునేందుకు.. జీవితాంతం ఆ ప్రేమని కాపాడుకునేందుకు ఒకరికొకరు వాగ్దానం చేసుకుంటారు. ఆ వాగ్దానానికి కట్టుబడి ఉండేందుకు ఇరువురూ జీవితాంతం శ్రద్ధ వహించాలి. ఎంతో బాధ్యతతో మెలగాలి. జీవిత ప్రయాణంలో ఎన్ని ఒడిదుడుకులొచ్చినా.. ఇద్దరు ఎదుర్కొని ముందుకు సాగాలనే లక్ష్యంతోనే వాగ్దానం చేసుకుంటారు. బహుమతులు కొన్నిరోజులకి మాయమైపోవచ్చు. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం అంటే మాములు విషయం కాదు. అందుకే ఈ డేకి ఎంతో స్పెషల్.

హగ్ డే...!

భావాలను మాటలతో చెప్పలేనప్పుడు స్పర్శతో వాటిని వ్యక్తపరచవచ్చు. చాలా సందర్భాలలో భావాలను వ్యక్తపరచడానికి మాటలు రావు. అది బాధైనా, సంతోషమైనా ఏదైనా సరే. ఆ సమయంలో హగ్ చేసుకుంటే.. వారికి ఇట్టే తెలిసిపోతుంది. బాధలో ఉన్నప్పుడు హగ్ చేసుకుంటే.. ఎదుటివారు ఓదార్పునిస్తారు. సంతోషంలో అయితే ఆ హ్యాపీనెస్ని వాళ్లు షేర్ చేసుకుంటారు. కౌగిలించుకోవడం వల్ల ఆక్సిటోసిన్ విడుదల అవుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆందోళనను, నిరాశను తగ్గిస్తుంది. ఒకరి ప్రేమ మరొకరికి వారి భావోద్వేగాలను అర్థం చేసుకునేందుకు ఇదొక చక్కటి మార్గం.

కిస్ డే..!

ముద్దు ప్రేమికుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచుతుంది. ప్రేమికులు తాము ప్రేమలో ఉన్నామని బయటకు చెప్పడానికే.. నలుగురికి తెలియజేయడానికే కిస్ చేసుకుంటారు. కిస్ ప్రేమ యొక్క నిబద్ధతను తెలియజేస్తుంది.
చివరగా ఫిబ్రవరి 14 వాలంటైన్స్ డే జరుపుకుంటారు. వారం రోజుల్లో ఒక్కో రోజుకి ఒక్కో స్పెషల్. ఈ వారం రోజుల మధురానుభూతుల సమ్మేళనమే వాలంటైన్స్ డే.



## బెల్లంపల్లి కౌంటింగ్ కేంద్రంలో హైడ్రామా ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాకపై బీఆర్ఎస్ నిరసన

- అనుమతి లేకుండా లోపలికి వచ్చారని వాగ్వాదం.. అధికారుల తీరుపై ఆగ్రహం
- రంగంలోకి దిగిన ఏసీపీ రవికుమార్.. ఇరువర్గాల మధ్య తోపులాట




మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఫిబ్రవరి 13 /అక్షరం న్యూస్–

మున్సిపల్ ఎన్నికల ఫలితాల కౌంటింగ్ సందర్భంగా బెల్లంపల్లిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా ఎమ్మెల్యే గడ్డం వినోద్ నేరుగా కౌంటింగ్ హాల్‌లోకి రావడం రాజకీయ దుమారానికి దారితీసిందిఎమ్మెల్యే గడ్డం వినోద్ నేరుగా రిసెప్షన్ వేదిక వద్దకు వచ్చి కూర్చోవడాన్ని చూసిన బీఆర్ఎస్ అభ్యర్థులు, ఏజెంట్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అధికారుల తీరుపై మండిపడుతూ వారితో వాగ్వాదానికి దిగారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను లోనికి అనుమతించని అధికారులు, అధికార పార్టీ ఎమ్మెల్యేను ఎలా అనుమతిస్తారని నిలదీశారు. అధికారుల తీరు ఏకపక్షంగా ఉందంటూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల అనిత ఏజెంట్, మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మరియు అభ్యర్థి తాండ్ర రామకృష్ణ ఎమ్మెల్యే రాకను తీవ్రంగా వ్యతిరేకించారు. అదే సమయంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ ఏజెంట్ ముచ్చర్ల మల్లయ్యకు, బీఆర్ఎస్ నేతలకు మధ్య మాటకు మాట పెరిగి తోపులాట జరిగింది. దీంతో కౌంటింగ్ కేంద్రం వద్ద పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. పరిస్థితి విషమిస్తుండటంతో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ వెంటనే జోక్యం చేసుకున్నారు. ఇరువర్గాలను శాంతింపజేసి, వాగ్వాదాన్ని సద్దుమణిగేలా చేశారు. కౌంటింగ్ ప్రక్రియ దాదాపు ముగింపు దశకు వచ్చిన సమయంలో ఈ అపశృతి చోటుచేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే లోపలికి వచ్చిన తీరుపై బీఆర్ఎస్ కార్యకర్తలు కౌంటింగ్ కేంద్రం వెలుపల కూడా ఆందోళన నిర్వహించారు. మొత్తానికి పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణగడం, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## మంచిర్యాల కార్పొరేషన్‌లో కాంగ్రెస్ 'హవా' తొలి ఎన్నికల్లోనే ప్రభంజనం

- 60 డివిజన్లలో 44 స్థానాలు కైవసం.. కుప్పకూలిన ప్రతిపక్షాలు
- బీఆర్ఎస్ 8, బీజేపీ 5 స్థానాలకే పరిమితం.. జనసేన ఖాతా ఓపెన్




మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఫిబ్రవరి 13 /అక్షరం న్యూస్–

మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా ఆవిర్భవించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించింది. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించి 60 డివిజన్లకు గాను 44 స్థానాల్లో విజయం సాధించి కార్పొరేషన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. దీంతో తొలి పాలకవర్గంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీతో ఆధిపత్యాన్ని చాటుకుంది. హాజీపూర్ మండలం ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు పకడ్బందీగా నిర్వహించారు. 60 డివిజన్లకు 60 టేబుళ్లు ఏర్పాటు చేసి, 66 మంది సూపర్వైజర్లు, 132 మంది సహాయకులతో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో లెక్కింపు పూర్తైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 240 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పార్టీల వారీగా ఫలితాలు పరిశీలిస్తే కాంగ్రెస్ 59 మంది అభ్యర్థులను బరిలో నిలబెట్టగా 44 మంది విజయం సాధించారు. బీఆర్ఎస్ 58 మంది అభ్యర్థులతో పోటీ చేసి కేవలం 8 స్థానాలకే పరిమితమైంది. బీజేపీ 58 మంది అభ్యర్థులతో పోటీ చేసి 5 స్థానాల్లో గెలుపొందింది. ఏఐఎమ్ఐఎం 18 మంది పోటీ చేయగా 2 స్థానాలు దక్కించుకుంది. జనసేన నాలుగు స్థానాల్లో పోటీ చేసి ఒక డివిజన్‌లో విజయం సాధించింది. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయారు. ఈ ఫలితాలతో మంచిర్యాల కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష ఆధిక్యం సాధించి సరికొత్త రాజకీయ చరిత్ర సృష్టించింది.

## స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ కైవసం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 13

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 18 వార్డులు ఉన్న మున్సిపాలిటీలో 13 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, 5 వార్డులను బీఆర్ఎస్ దక్కించుకుంది. దీంతో మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ పార్టీకి దక్కింది. ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ అభ్యర్థులు,పార్టీ శ్రేణులు భారీగా సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ,డీజే పాటలతో నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది



## కాంగ్రెస్ పతనానికి మున్సిపల్ ఎన్నికలే నాంది: బాల్క సుమన్

- క్యాతనపల్లిలో బీఆర్ఎస్-సీపీఐ కూటమి ఘన విజయం.. హోరెత్తిన సంబరాలు
- మంత్రి ప్రలోభాలను తలదన్ని కేసీఆర్ నాయకత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలు



మంచిర్యాల జిల్లా /మందమర్రి /ఫిబ్రవరి 13 /అక్షరం న్యూస్ –

ంంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్–సీపీఐ పొత్తుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో మందమర్రి, క్యాతనపల్లి ప్రాంతాల్లో గులాబీ, ఎర్రజెండా శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. ఈ విజయోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కాంగ్రెస్ పార్టీపై మరియు స్థానిక మంత్రిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. ఈ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది అని అభివర్ణించారు. స్థానిక మంత్రి ఓటర్లను అనేక ప్రలోభాలకు గురిచేసినప్పటికీ, క్యాతనపల్లి మున్సిపల్ ప్రజలు ధర్మం వైపు నిలబడి బీఆర్ఎస్–సీపీఐ కూటమిని ఆశీర్వదించారని తెలిపారు. ?రాష్ట్రంలో మళ్ళీ కేసీఆర్ నాయకత్వం రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని, దానికి క్యాతనపల్లి ఫలితాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ కౌన్సిల్‌లో అద్భుతమైన పరిపాలన అందిస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని, భవిష్యత్తులో ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ?ఈ గెలుపును క్యాతనపల్లి ప్రజలకు అంకితం ఇస్తున్నట్లు బీఆర్ఎస్–సీపీఐ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ: జిల్లా ఎన్నికల అధికారి



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల / ఫిబ్రవరి 13 /అక్షరం న్యూస్–

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో ఉన్న ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌లతో కలిసి పరిశీలించారు. అలాగే బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్‌లతో కలిసి సందర్శించారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపుకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు కేటాయించినట్లు చెప్పారు. బెల్లంపల్లి మున్సిపాలిటీకి 19 మంది సూపర్వైజర్లు, 37 మంది సహాయకులు, చెన్నూర్ మున్సిపాలిటీకి 10 మంది సూపర్వైజర్లు, 20 మంది సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 24 మంది సూపర్వైజర్లు, 48 మంది సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 9 మంది సూపర్వైజర్లు, 18 మంది సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారుల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్ వన్ సైడ్.. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా...వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్.



వరంగల్ జిల్లా / వరంగల్ / అక్షరం న్యూస్ –: తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలు, ఇచ్చిన మాటలు నెరవేర్చడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావడానికి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కుటుంబ పాలనను కాదు ప్రజాపాలనే బంగారు తెలంగాణ దిశగా పయనిస్తుందని దృఢంగా భావిస్తున్నారు. రానున్న రోజుల్లో జరగబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల ఫలితాలు కూడా ఇంతకుమించి ప్రజా ఆశీర్వాదాన్ని అందిస్తాయని దృఢంగా మేము నమ్ముతున్నామని అన్నారు. ఈ గెలుపుకి కారణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులకు ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నా అని మహమ్మద్ అయూబ్ అన్నారు.

## ఒక్క సీటుకే పరిమితమైన బిజెపి రామగుండం మున్సిపాలిటీలో బిజెపికి చుక్కెదురు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత కార్పొరేషన్ గా మారిన తర్వాత కూడా కౌన్సిలర్ కార్పొరేటర్ జరిగిన ఎన్నికల్లో బిజెపి 8 సీట్లకు పైగా ఎప్పుడు గెలుచుకుంటూ ఉండేది. కానీ ఈసారి మాత్రం ఒక్క సీటుకే పరిమితమైంది. 60 డివిజన్ల లో సరైన అభ్యర్థులను కూడా నిలబెట్టలేకపోయింది. నిలబెట్టిన వారు కూడా ఈసారి ఎన్నికల్లో నెగ్గలేకపోయారు. కేవలం ఒకే ఒక్కరు మాత్రమే ఎన్టిపిసి ఏరియాలో తోట కుమార్ గెలిచారు. రామగుండం నియోజకవర్గం లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించిన బిజెపి తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం అత్యధిక ఓట్లు సాధించింది. కానీ చిత్రంగా రామగుండం కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికల్లో మాత్రం ఎక్కడా గెలవలేదు. ఒకటి రెండు చోట్ల మినహా గట్టి పోటీ కూడా ఇవ్వలేకపోయింది. బిజెపిలో ఈసారి కేంద్ర మంత్రి పర్యటన కూడా జరిగింది. కొంతమంది రాష్ట్ర జాతీయ నాయకులకు కూడా ఇక్కడ ప్రచారం నిర్వహించారు. కానీ ఎందుకో బీజేపీ ఈసారి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో మంచి ఫలితాలు రాబట్ట లేకపోయింది. ఇందుకు కారణం అగ్ర నాయకుల మధ్య అగ్ర నాయకుల మధ్య సాయోద్య లేకపోవడం, నాయకుల మధ్య విభేదాలు కలిసికట్టుగా పనిచేయలేకపోవడం, టికెట్ల పంపిణీ కూడా సరిగ్గా జరగలేదని వాదనలు వినిపిస్తున్నాయి. క్రమశిక్షణ కలిగిన బిజెపి పార్టీ లో గెలుపు గుర్రాలను వెతకడంలో విఫలమైందనే భావన వినిపిస్తోంది. ప్రజాధరణ కలిగిన నాయకుల ఎంపికలో కూడా విఫలమైనట్టు తెలుస్తోంది. రామగుండంలో ఒక నాయకుని ఆధ్వర్యంలో పనిచేయాలనే పార్టీ పద్ధతిని పలువురు విస్మరించి జూనియర్ సీనియర్ అనే ఫీలింగ్ లో పార్టీకి అప్లై చేస్తే చేస్తున్నారని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి

## కేటీఆర్ ఇలాకా సిరిసిల్లలో బిఆర్ఎస్ సునామి

- గత అధికారంలో ఉన్నప్పుడు 22 సీట్లు
- ఇప్పుడు అధికారం కోల్పోయిన తరువాత 27 కౌన్సిలర్ల సీట్లు కైవసం

–మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ ను ఆశీర్వదించిన సిరిసిల్ల పట్టణ ప్రజలు

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్): కేటీఆర్ ఇలాకా సిరిసిల్ల మున్సిపల్ ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. తెలంగాణ భవనంలో గెలుపొందిన కౌన్సిలర్లతో పార్టీ నాయకులతో కార్యకర్తలతో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తోట ఆగయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పై ప్రజలు విసుగుచెంది సిరిసిల్ల పట్టణ ప్రజలు మున్సిపల్ ఎలక్షన్లలో బ్రహ్మరథం పట్టారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ ఎలక్షన్లలో 22 స్థానాలు గెలిపించి గులాబీ జెండా ఎగరవేశారని ఇప్పుడు అధికారం కోల్పోయిన తరువాత 27 కౌన్సిలర్ స్థానాలను ప్రజలు గెలిపించి బ్రహ్మరథం పట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట ఆగయ్య తో పాటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ తుల ఉమా పార్టీ నాయకులు కొండూరి రవీందర్ రావు, చీటి నర్సింగరావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, గూడూరు ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మ్యాన రవి గెలుపొందిన కౌన్సిలర్లు నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు తరలివచ్చి టపాసాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.



# బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి స్వతంత్రుల చుట్టూ తిరుగుతున్న రాజకీయం

**14-14తో కాంగ్రెస్, బీఆర్ఎస్ 'టై'.. కింగ్ మేకర్లుగా ఐదుగురు స్వతంత్రులు**

**ఆఫర్ల గాలం వేస్తున్న ప్రధాన పార్టీలు.. క్యాంపు రాజకీయాలకు తెరలేచినట్లేనా?**

మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఫిబ్రవరి 13 /అక్షరం న్యూస్ –

బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు పతాక స్థాయి ఉత్కంఠకు దారితీశాయి. మొత్తం 34 వార్డులకు గాను కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలు చెరో 14 స్థానాల్లో గెలుపొంది సరిగ్గా సమాన స్థాయిలో నిలిచాయి. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పుడు అందరి దృష్టి ఐదుగురు స్వతంత్రులు మరియు ఒక్క బీజేపీ సభ్యుడిపైనే ఉంది.

### స్వతంత్రులకు 'ఆఫర్ల' గాలం!

?మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు మొదలైంది. స్వతంత్ర అభ్యర్థులను తమ వైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీల నేతలు రంగంలోకి దిగి భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే స్వతంత్రులతో




రహస్యంగా సంప్రదింపులు జరుపుతున్నారని, వారిని క్యాంపులకు తరలించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని సమాచారం. కింగ్ మేకర్లుగా మారిన ఈ ఐదుగురు ఎటు వైపు మొగ్గు చూపుతారనే దానిపైనే బెల్లంపల్లి భవిష్యత్తు ఆధారపడి ఉంది.

### ?విజేతల పూర్తి జాబితా ఇవే:

?కాంగ్రెస్ పార్టీ (14 స్థానాలు): దావ స్వాతి (7), ఎండి నిజాముద్దీన్ (8), డికొండ పద్మ (10), గాలి సుమలత (11), చింతల వసంత (15), రాగంశెట్టి సతీష్ (17), జంగం కల్పన (23), దామెర విజయలలిత (24), కంకటి ప్రణీత (25), ఇప్ప కుమారస్వామి (26), భౌతి శ్రావణ్ కుమార్ (27), చిప్ప అర్చన (28), మేడి పున్నం చంద్ (29), మరియు నీలి హారిక (32) విజయం సాధించారు.?బీఆర్ఎస్ పార్టీ (14 స్థానాలు): కొయ్యడ ప్రసన్న (1), లక్కాకుల సౌజన్య (3), ఈట కమల (4), గోగర్ల స్వప్న (5), సల్ల కృష్ణవేణి (6), కాంపెల్లి రాజం (9), తిరుమల వాసు ధరావత్ (12), దొంగల రాజకుమార్ (13), ఆశాది మధు (14), బత్తుల అనిత (18), ఎస్.కె. సిమ్రాన్ (19), తాండ్ర స్రవంతి (20), రాజనాల రమేష్ (21), మరియు బండారి స్రవంతి (31) గెలుపొందారు.?స్వతంత్రులు ఁ బీజేపీ: నిచ్చకోల వంశీ (2), మతమారి రాయమల్లు (16), పీక ఎల్లాబాయ్ (22), సుకేశిని భరద్వాజ్ (30), పోలు ఉమాదేవి (33) స్వతంత్రులుగా గెలవగా, 34వ వార్డులో బీజేపీ నుండి కొక్కుల రామ్మూర్తి విజయం సాధించారు.

### ?క్లైమాక్స్ ఎవరిది?

?బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఇప్పుడు "హైడ్రామా" పతాక స్థాయికి చేరింది. ప్రధాన పార్టీలు తమ బలాన్ని నిరూపించుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. బీజేపీ సభ్యుడి ఓటు మరియు ఐదుగురు స్వతంత్రుల నిర్ణయమే చైర్మన్ పీఠాన్ని నిర్ణయించబోతున్నాయి. ఈ రాజకీయ చదరంగంలో గెలిచి మున్సిపల్ పీఠాన్ని అధిరోహించేది ఎవరో తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే!

# పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ రేసులో నూగిళ్ల మల్లయ్య






**ముందస్తు ప్రకటనతో కాంగ్రెస్‌లో క్యాంప్ రాజకీయాలు చర్చనీయాంశం**

దొమ్మటి రాజేష్ పెద్దపల్లి ప్రతినిధి;

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో, చైర్మన్ పదవిపై రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు నుంచి విజయం సాధించిన నూగిళ్ల మల్లయ్య ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ రేసులో ముందంజలో ఉన్నారు.

### ఎన్నికల ముందే చైర్మన్ అభ్యర్థి ప్రకటన

ఎన్నికల ప్రక్రియ పూర్తికాకముందే నూగిళ్ల మల్లయ్యకు చైర్మన్ పదవి కేటాయిస్తామని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఈ ప్రకటనతో చైర్మన్ పదవిపై కాంగ్రెస్‌లో స్పష్టత వచ్చినట్టుగా భావిస్తున్నారు.

### 27 వార్డుల్లో కాంగ్రెస్ విజయం... అయినా క్యాంప్ రాజకీయాలు

మొత్తం 36 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 27 స్థానాల్లో విజయం సాధించినప్పటికీ, చైర్మన్ పదవి కోసం క్యాంప్ రాజకీయాలకు వెళ్లాల్సిన అవసరం ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొంతమంది కౌన్సిలర్లు కూడా చైర్మన్ పదవిపై ఆసక్తి చూపడం పార్టీ లోపల చర్చనీయాంశంగా మారింది.

### 16న బలపరీక్ష... అదే రోజు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

ఈ నెల 16వ తేదీ సోమవారం పెద్దపల్లి మున్సిపాలిటీలో బలపరీక్ష నిర్వహించనున్నారు. బలపరీక్ష అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను కూడా అదే రోజు నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చైర్మన్ పదవిపై జరుగనున్న రాజకీయ సమీకరణలు మరింత కీలకంగా మారాయి.

### ముందస్తు ప్రకటనతో రాజకీయ ప్రకంపనలు

ఇతర ఆశావహులు పోటీలోకి వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ, ముందుగానే నూగిళ్ల మల్లయ్య పేరును ఖరారు చేయడం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఈ వ్యవహారం కాంగ్రెస్ శిబిరంలో భిన్న స్వరాలకు దారి తీసినట్టు సమాచారం.

### ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారిన సమీకరణలు

చైర్మన్ పదవిపై అందరినీ ఒక త్రాటిపైకి తీసుకురావడం స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావుకు సవాలుగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పార్టీ క్రమశిక్షణతో పాటు సమన్వయంతో సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

# విటమిన్ బి12 లోపం ఉంటే మన శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..!



మన శరీరానికి అవసరమయ్యే బి కాంప్లెక్స్ విటమిన్లలో విటమిన్ బి12 కూడా ఒకటి. దీనిని కోబాలమిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. విటమిన్ బి12 మన శరీరంలో ముఖ్య విధులను నిర్వర్తిస్తుంది. నాడీ కణాల నిర్మాణంలో, ఎర్ర రక్తకణాల నిక్మాణంలో, డీఎన్ఏ సంశ్లేషణకు ఈ విటమిన్ చాలా చాలా అవసరం. శరీరంలో విటమిన్ బి12 లోపించడం వల్ల మనం అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుంది. ఈ విటమిన్ లోపాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల మనం తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశం కూడా ఉంది. విటమిన్ బి12 ఉండే ఆహారాలను తీసుకోకపోవడం, జీర్ణాశయంలో హైడ్రోక్లోరిక్ ఆమ్లం లేకపోవడం, రక్తహీనత ఎక్కువగా ఉండడం, ఉదర కుహర వ్యాధులు ఎక్కువగా ఉండడం వంటికారణాల వల్లశరీరంలో విటమిన్‌బి12 లోపం తలెత్తుతుంది.

### గాయాలు మానడంలో ఆలస్యం..

విటమిన్ బి12 లోపించినప్పుడు మనం శరీరం కొన్ని సంకేతాలను ఇస్తుంది. ఈ హెచ్చరికలను ముందుగానే గుర్తించడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురి కాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. విటమిన్ బి12 లోపాన్ని హెచ్చరికల ద్వారా శరీరం ఏ విధంగా తెలియజేస్తుందో.. ఇప్పుడు తెలుసుకుందాం. శరీరంలో విటమిన్ బి12 లోపించడం వల్ల గాయాలు త్వరగా నయం అవ్వవు. విటమిన్ బి12 లోపించడం వల్ల ఎర్రరక్తకణాల ఉత్పత్తి తగ్గుతుంది. దీంతో శరీరానికి ఆక్సిజన్, రక్తం సరఫరా తగ్గుతాయి. దీంతో గాయాలు నయం అవ్వడానికి సమయం ఎక్కువగా పడుతుంది. విటమిన్ బి 12 లోపించడం వల్ల పాదాల్లో జలదరింపు ఎక్కువగా ఉంటుంది. పాదాల్లో తిమ్మిర్లు, నరాలు దెబ్బతినడం, నడవడం కష్టంగా మారడం వంటి లక్షణాలు విటమిన్ బి12 లోపాన్ని సూచిస్తాయి.

### అలసట, బలహీనత..

వీటితో పాటు విటమిన్ బి12 లోపించడం వల్ల అలసిపోయినట్టుగా, శరీరం బలహీనంగా ఉన్నట్టు ఉంటుంది. వికారం, వాంతులు లేదా విరేచనాలు అవుతాయి. ఆకలి తగ్గడం, శరీర బరువు తగ్గడం కూడా జరుగుతుంది. ఇవే కాకుండా నోరు నొప్పిగా ఉండడం, చర్మం సున్నితంగా మారడం, నాడీ సంబంధిత సమస్యలు తలెత్తడం, కంటిచూపు మందగించడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. విటమిన్ బి12 లోపించడం వల్ల మానసిక సమస్యలు కూడా తలెత్తుతాయి. ఆందోళనగా, గందరగోళంగా ఉంటుంది. చికాకు, డిప్రెషన్ వంటి సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. మనం ప్రవర్తించే తీరు కూడా మారుతుంది.

### వీటిని తీసుకోవాలి..

ఇటువంటి లక్షణాలను బట్టి మన శరీరంలో విటమిన్ బి12 లోపం ఉందని గ్రహించాలి. వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి. ఈ సమస్యతో బాధపడే వారికి ముందుగా సప్లిమెంట్స్ ను సూచిస్తున్నారు. సమస్య తీవ్రతను బట్టి వారానికి ఒక విటమిన్ బి12 ఇంజెక్షన్ ను కూడా సిఫార్సు చేస్తారు. ఇక వీటితో పాటు విటమిన్ బి12 ఎక్కువగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవాలి. విటమిన్ బి12 ఎక్కువగా మాంసాహారంలో ఉంటుంది. గుడ్లు, చేపలు, మాంసం, లివర్, పీతలు, పుట్టగొడుగులు, పాలు, పాల పదార్థాలు, టోఫు వంటి ఆహారాల్లో విటమిన్ బి12 ఉంటుంది. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల విటమిన్ బి12 లోపం తగ్గడంతో పాటు భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

# మీ చర్మంపై ఈ సంకేతాలు కనిపిస్తుంటే.. డయాబెటిస్ ఉన్నట్లే నిర్లక్ష్యం చేయకండి..!



డయాబెటిస్ తో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. మన దేశంలో దాదాపు 90 మిలియన్ల మంది డయాబెటిస్ తో బాధపడుతున్నారని 2025 –26 లో నిర్వహించిన ఓ ఆర్థిక సర్వే చెబుతోంది. మారిన మన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఈ సమస్యకు ప్రధాన కారణాలని వైద్యులు చెబుతున్నారు. అధిక దాహం, తరచూ మూత్రవిసర్జన, విపరీతమైన అలసట, దృష్టి లోపాలు వంటి సంకేతాలు డయాబెటిస్ ను తెలియజేస్తాయి. ఇవే కాకుండా మన చర్మం కూడా డయాబెటిస్ సంకేతాలను తెలియజేస్తుంది. కానీ చర్మంపై వచ్చే ఈ మార్పులను చాలా మంది తోసిపుచ్చుతారు. కానీ ఈ లక్షణాలను గమనించి తక్షణ వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం. డయాబెటిస్ ఉందని చర్మం తెలియజేసే లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### డయాబెటిక్ డెర్మోపతి..

శరీరం లోపల జీవక్రియ మార్పులు జరిగినప్పుడు, రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు చర్మంపై చిన్న, గుండ్రని, గోధుమ రంగు లేదా ఎరుపు రంగు మచ్చలు అభివృద్ధి చెందుతాయి. ఇవి ఎక్కువగా కాళ్లపై కనిపిస్తాయి. ఈ మచ్చల వల్ల ఎటువంటి నొప్పి, దురద ఉండదు. రక్తనాళాల్లో డయాబెటిస్ కారణంగా జరిగే మార్పులను ఈ మచ్చలు సూచిస్తాయి.

### అకాంథోసిస్ నిగ్రికాన్స్..

డయాబెటిస్ కారణంగా మెడ, చంకలపై చర్మం నల్లగా మారుతుంది. అలాగే చర్మం మందంగా తయారవుతుంది. శరీరం ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయడానికి ఇబ్బంది పడుతుందని ఈ సంకేతాలు తెలియజేస్తాయి. ఊబకాయం, డయాబెటిస్ తో బాధపడే వారిలో ఈ లక్షణాలు మనకు స్పష్టంగా కనిపిస్తాయి. చర్మం ఇలా రంగు మారడాన్ని గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

### నయం కానీ గాయాలు లేదా నెమ్మదిగా నయం అయ్యే గాయాలు..

గాయాలు తగిలినప్పుడు చర్మం సకాలంలో నయం అవ్వదు. చర్మం నయం అవ్వడానికి చాలా సమయం పడుతుంది. డయాబెటిస్ కారణంగా శరీర జీవక్రియ నెమ్మదిగా ఉంటుంది. దీంతో చర్మానికి రక్తప్రవాహం, ఆక్సిజన్, పోషకాలు నెమ్మదిగా అందడం వల్ల గాయాలు నెమ్మదిగా నయం అవుతాయి. అంతేకాకుండా డయాబెటిస్ కారణంగా రోగనిరోధక శక్తి తగ్గుతుంది. బలహీనమైన రోగనిరోధక కణాలు చర్మ కణజాలాన్ని మరమ్మత్తు చేయడంలో అవరోధాలు కలగడం వల్ల కూడా చర్మ గాయాలు మానడానికి సమయం ఎక్కువగా పడుతుంది.

### ఫంగల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ లు..

రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గుతుంది. దీని వల్ల సూక్ష్మ క్రిములు సులభంగా శరీరంపై దాడి చేస్తాయి. తద్వారా పదేపదే తామర, కాండిడియాసిస్, మూత్రనాళాల ఇన్ఫెక్షన్‌లు, చర్మపు గడ్డలు వంటి సమస్యలు వస్తాయి.

### చర్మం పొడిగా మారడం..

రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల శరీరం నుండి నీరు ఎక్కువగా బయటకు వస్తుంది. ఇది డీహైడ్రేషన్ కు దారి తీస్తుంది. దీంతో చర్మం పొడిగా మారుతుంది. దురద కూడా ఎక్కువగా వస్తుంది. దీనితో పాటు రక్తంలో ఎక్కువగా ఉండే చక్కెర స్థాయిలు రక్తనాళాలను, నరాలను దెబ్బతీస్తాయి. దీంతో చర్మాన్ని తేమగా ఉంచే చెమట, నూనె ఉత్పత్తి తగ్గుతుంది. చర్మానికి రక్తప్రసరణ, పోషకాలు సరిగ్గా అందకపోవడం వల్ల చర్మం పొడిగా మారడంతో పాటుగా దురద కూడా ఎక్కువగా వస్తుంది.

### నెక్రోబయోసిస్ లిపోయిడికా..

ఈ సమస్య చాలా అరుదైనప్పటికీ పాదం అడుగు భాగంగా స్పష్టమైన అంచులతో మెరిసే, గోధుమ లేదా పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. అలాగే ఈ మచ్చలు పడిన చోట చర్మం పలుచగా తయారవుతుంది. చర్మం లోపల నుండి సిరలు కూడా కనిపిస్తాయి. కొన్నిసార్లు పుండ్లు పడే అవకాశం కూడా ఉంది. ఈ సమస్య మహిళలు, దీర్ఘకాలంగా చక్కెర వ్యాధితో బాధపడే వారిలో వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

### బొల్లి..

చర్మం దాని సహజ రంగును కోల్పోయి పాలలా తెల్లగా మారుతుంది. టైప్ 1, టైప్ 2 డయాబెటిస్ ఉన్న వారిలో బొల్లి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. టైప్ 1 డయాబెటిస్ ఒక ఆటో ఇమ్యూన్ ఆరోగ్య పరిస్థితి. కనుక బొల్లి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. శరీర రోగనిరోధక వ్యవస్థ వర్ణద్రవ్యాన్ని ఉత్పత్తి చేసే ఆరోగ్యకరమైన చర్మ కణాలను తప్పుగా భావించి వాటిపై దాడి చేస్తుంది. దీంతో చర్మం తెల్లగా మారిపోతుంది. ఇక టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారిలో దీర్ఘకాలిక జీవక్రియ ఒత్తిడి, రోగనిరోధక వ్యవస్థ సరిగ్గా పనిచేయకపోవడం వల్ల బొల్లి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

# 100కోట్లతో ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తా





- అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి..
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 13:

మొట్ట మొదటి స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికలలో భారీ విజయాన్ని నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి. 18స్థానాలకు 13స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయదుందుంబి మోగించింది. దింతో ఘనపూర్ మున్సిపాలిటీ జై కాంగ్రెస్ నినాదాలతో మారుమోగింది. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంబరాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది. విజయం సాధించిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో 18వార్డులకు 13వార్డులలో విజయం సాధించి సంపూర్ణ మెజారిటీతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 72శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ గెలుపుతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట, కడియం శ్రీహరి వెంటే ఉన్నారనే విషయం స్పష్టం అయిందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, వ్యక్తిగత ఆరోపణలు చేసిన చేసినా మున్సిపాలిటీ ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

ఇక నుండి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోనని స్పష్టం చేశారు. నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలా ముందుకు వెళ్ళానున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. అవినీతి, అక్రమాలు లేని పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి మరో 50కోట్ల నిధులు మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రానున్న రెండేళ్లలో 100కోట్లతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తానని స్పష్టం చేశారు. అలాగే ప్రతీ వార్డులో అభివృద్ధి పనులకు 2కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో అడిగిన వేంటేనే నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం విశేష కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించిన మున్సిపాలిటీ ప్రజలకు, హృదయపూర్వక అభినందనలు తెలిపారు.


ఈ కార్యక్రమంలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం





స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 13(అక్షరం న్యూస్)

ఓదెల మల్లికార్జునస్వామి కల్యాణాన్ని శుక్రవారం పురోహితులు, అర్చకులు వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేద పండితులు, అర్చకుల మంత్రోచ్చరణాల మధ్య మధ్యాహ్నం 1.30 గంటలకు కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దంపతులు పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సమర్పించారు అడిషనల్ కలెక్టర్ డాక్టర్ వేణు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఉదయం 10.30 నుంచి ప్రారంభమైన కల్యాణోత్సవ వేడుకలు, వేద పండితులు మధ్యాహ్నం వరకు కొనసాగించారు. అర్చకుల మంత్రోచ్చారణలతో మధ్య, మేళ తాళాలతో ఉత్సవ విగ్రహాలను వేదికకు తీసుకువచ్చి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అక్షింతలు సమర్పించి ఆశీర్వచనాన్ని పొందారు. హైదరాబాదుకు చెందిన భక్తుడు సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు కార్యక్రమంలో. ఈఓ సదయ్య, వేద పండితులు అర్చకులు ధూపం మఠం వీరభద్రయ్య, భవాని ప్రసాద్, పంచాక్షరయ్య, గంగాధర స్వామి తోపాటు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ మాజీ ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 13: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని నిడిగొండ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని భాం జీపేటకు చెందిన ఉప్పల ఎల్లయ్య, బాబు మోటారు సైకిల్ పై జనగామ నుండి బాంజీపేటకు వస్తున్న క్రమంలో యూ–టర్న్ వద్ద టాటా ఎస్ వాహనం ఢీ–కొనగా, మోటారు సైకిల్పై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## వెల్ది మోడల్ స్కూల్లో ఘనంగా 'ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్), ఫిబ్రవరి 13: ప్రముఖ రచయిత్రి సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో శుక్రవారం ఘనంగా 'ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన,కవితా రచనతో పాటు పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఆంగ్ల ఉనాధ్యాయుడు కందగట్ల గణేష్, ఉపాధ్యాయురాలు బి. సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఇలాకాలో చరిత్ర సృష్టించిన ఏకైక ఇండిపెండెంట్ అభ్యర్థి బోల్గం వైష్ణవి-నాగరాజ్ గౌడ్

బ్రహ్మారథం పట్టిన పదవ వార్డ్ చిన్న బోనాల భూపతి నగర్ ముష్టి పెల్లి గ్రామ ప్రజలు



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్): కేటీఆర్ ఇలాకా సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలలో సిరిసిల్ల పట్టణం 10వ వార్డు కౌన్సిలర్ గా బోల్గం నాగరాజ్ గౌడ్ భార్య వైష్ణవి ఏకైక ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుపై పోటీచేసి గెలుపొంది చరిత్ర సృష్టించారు. గత మున్సిపల్ ఎన్నికలలో పదవ వార్డు నుండి బోల్గం నాగరాజు గౌడ్ బిజెపి టికెట్ మీద కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు. ఈసారి బీసీ మహిళ రిజర్వ్ కావడంతో భార్య కొరకు బిజెపి టికెట్ ఆశించి భంగపడ్డారు. దీనితో ఇతర పార్టీలు ఆహ్వానించిన వెళ్లకుండా పదవ వార్డ్ లోని చిన్న బోనాల, భూపతి నగర్, ముష్టి పెల్లి గ్రామ ప్రజల కొరకు బిఆర్ఎస్ అభ్యర్థి నాగుల కావ్య పై ఇండిపెండెంట్ గా బ్యాట్ గుర్తుపై బోల్గం వైష్ణవి పోటీచేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.

## ఎన్టిపిసి టౌన్షిప్ లోని 24 వ డివిజన్లో ఎగిరిన కాంగ్రెస్ జెండా సుజాత వరుస విజయాలకు బ్రేక్



జ్యోతినగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి టౌన్షిప్ టెంపరరీ టౌన్షిప్ పరిధి కలిగిన 24 వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి కొలను కవితా రెడ్డి 150 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గతంలో వరుసగా నాలుగు సార్లు గెలిచిన కొలిపాక సుజాత ఈసారి కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. కొలను కవితా రెడ్డికి 509 ఓట్లు రాగా, తొలిపాక సుజాతకు 359 ఓట్లు వచ్చాయి. ఎన్నికల్లో 24 డివిజన్ నుంచి పోటీ చేసిన టిఆర్ఎస్ అభ్యర్థి కే సుశీల కు 40 ఓట్లు, బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన శోభారానికి 129 ఓట్లు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థికి 171 ఓట్లు వచ్చాయి. బాగా ఎన్నికల్లో గెలిచిన కవిత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అన్నివేళలా ఓటర్లకు అందుబాటులో ఉండి వారి అవసరాలకు పని చేస్తామని అన్నారు. ఈ విజయం ప్రజలందరి విజయమని అన్నారు. పార్టీ విభేదాలు లేకుండా ఏదైనా అవసరం ఉన్నప్పుడు రావాలని ఆమె పిలుపునిచ్చారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ సహకారంతో విజయం సాధించాన ని చెప్పారు. ఆమె ఇంటి వద్ద పలువురు అభినందనలు తెలిపారు. సాల్వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు వేముల కృష్ణయ్య విజేందర్ రెడ్డి గోపాల్ రావు సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

**60 వార్డుల్లో 38 సీట్లు కైవసం 29 మంది మహిళా విజేతలు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో గోదావరిఖని డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఓట్ల లెక్కింపు జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 60 వార్డులకు గాను 38 వార్డులు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 13 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) 6 సీట్లు దక్కించుకోగా,భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 1 సీటు,భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 1 సీటు సాధించాయి.స్వతంత్ర అభ్యర్థులు 1 వార్డులో విజయం సాధించారు. పార్టీ వారీగా సీట్లు:కాంగ్రెస్ పార్టీ -- 38భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) -- 13ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) -- 6భారతీయ జనతా పార్టీ (బీజేపీ) -- 1భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) -- 1స్వతంత్రులు -- 1?? మహిళా ప్రాతినిధ్యం విశేషంఈ ఎన్నికల్లో మొత్తం 29 మంది మహిళా అభ్యర్థులు విజయం సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నగర పాలనలో మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరిగినట్లు రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.?? హోరాహోరీ పోరు -- స్వల్ప మెజారిటీలతో ఫలితాలువార్డు నెం. 59లో కేవలం 2 ఓట్ల తేడాతో ఏఐఎఫ్బీ అభ్యర్థి బాలసాని తిరుపతి విజయం సాధించారు.వార్డు నెం. 8లో 4 ఓట్లతోనే పర్లపల్లి పుష్పలత గెలుపొందారు.మరోవైపు, వార్డు నెం. 38లో కాంగ్రెస్ అభ్యర్థి నెలికంటి రాము 1048 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడం విశేషం.పలుచోట్ల 10--50 ఓట్ల తేడాతో ఫలితాలు తేలడంతో ఎన్నికలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగినట్లు స్పష్టమైంది. రామగుండం మున్సిపల్ ఎన్నికలు -- పూర్తి 60 వార్డుల విజేతల జాబితావార్డువిజేత (పార్టీ ం పేరు)విజేత ఓట్లుఓటమి చెందిన అభ్యర్థి (పార్టీ)మెజారిటీ1కాంగ్రెస్ -- మడిపెల్లి విజయ2కాంగ్రెస్ -- బాపు వెంగల821ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- ఈదునూరి శ్రీకాంత్2513ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- వడ్లూరి రవి1034కాంగ్రెస్ -- మొహమ్మద్ రహీమ్3094కాంగ్రెస్ -- కంకనాల మౌనిక

700ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- వనం సరోజ1675కాంగ్రెస్ -- మాతూరి సత్యప్రసాద్896ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- దాతు శ్రీనివాస్1716భారత రాష్ట్ర సమితి -- శ్యామని అవుల543కాంగ్రెస్ -- జనగామ ప్రియాంక167కాంగ్రెస్ -- వేగోలపు రామదేవి796ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- కొమ్మ సారిత608ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- పర్లపల్లి పుష్పలత954కాంగ్రెస్ -- షణిగరపు శారద49కాంగ్రెస్ -- తల్లపెల్లి యుగంధర్1065భారత రాష్ట్ర సమితి -- కొలుగూరి సాయి కుమార్39910భారత రాష్ట్ర సమితి -- అడ్డాల గట్టయ్య938స్వతంత్ర -- మండ రమేష్16211ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- రమ్య కరెంగుల1425కాంగ్రెస్ -- పెద్దెల్లి తేజస్విని74912కాంగ్రెస్ -- షేక్ బాబూమియా728భారత రాష్ట్ర సమితి -- బొడ్డు రవీందర్5413కాంగ్రెస్ -- చుక్కల లావణ్య1362భారత రాష్ట్ర సమితి -- కాటుకు స్వాతి42114కాంగ్రెస్ -- బడావత్ శంకర్ నాయక్922భారత రాష్ట్ర సమితి -- పాలిత్య రవి నాయక్13415భారత రాష్ట్ర సమితి -- బుర్ర శశికళ876కాంగ్రెస్ -- బతిని స్వరూప5916భారత రాష్ట్ర సమితి -- రామ మండల588కాంగ్రెస్ -- భాగ్యలక్ష్మి గడ్డం1317కాంగ్రెస్ -- స్వరూప అనుము776భారత రాష్ట్ర సమితి -- మేది వనిత16118కాంగ్రెస్ -- దేవనపల్లి చక్రపాణి976భారతీయ జనతా పార్టీ -- దాసరి శ్రీనివాస్37519కాంగ్రెస్ -- మారెల్లి సుశీల890భారత రాష్ట్ర సమితి -- దాసరి భాగ్య31720భారత రాష్ట్ర సమితి -- తల్ల చిన్న రాజయ్య875కాంగ్రెస్ -- బండ రమేష్ రెడ్డి2721కాంగ్రెస్ -- కందుల స్వరూప765భారత రాష్ట్ర సమితి -- తాటికొండ శ్రీలత29222కాంగ్రెస్ -- కన్నూరి భాగ్యలక్ష్మి681భారత రాష్ట్ర సమితి -- రేణికుంట మంజుల37123కాంగ్రెస్ -- బెంద్రం సునీత861భారతీయ జనతా పార్టీ -- సోమారపు లావణ్య14224కాంగ్రెస్ -- కొలాని కవిత509స్వతంత్ర -- కొలిపాక సుజాత15025కాంగ్రెస్ -- సతీష్ సిరిశెట్టి956భారత రాష్ట్ర సమితి -- అస్మా ఫాతిమా47226భారత రాష్ట్ర సమితి -- బడావత్ నర్సమ్మ878కాంగ్రెస్ -- తమ్సీర్ తబస్సుమ్5327స్వతంత్ర -- ఆయేషా ఖానమ్705కాంగ్రెస్ -- అంరీన్ ఫాతిమా2928భారత రాష్ట్ర సమితి -- దరంగుల కుమార్583ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- బద్రి రాజన్న1429భారత రాష్ట్ర సమితి -- నిమ్మరాజుల రాజిని752భారతీయ జనతా పార్టీ -- కందుల అరుణ21330కాంగ్రెస్ -- ఇస్సంపెల్లి అంజయ్య1372భారత రాష్ట్ర సమితి -- మడిశెట్టి రవీందర్75131కాంగ్రెస్ -- షాహిదా1379భారతీయ జనతా పార్టీ -- అంగలి స్వరూప91132భారతీయ జనతా పార్టీ -- మమతా తోట707కాంగ్రెస్ -- పసుల రామదేవి16233కాంగ్రెస్ -- మెరుగూ భూలక్ష్మి653భారతీయ జనతా పార్టీ -- మిట్టపెల్లి సతీష్ కుమార్35434కాంగ్రెస్ -- స్వప్న ప్రియ1142భారతీయ జనతా పార్టీ -- జూపుడి విజయశ్రీ68835కాంగ్రెస్ -- జంగపల్లి రామదేవి1224భారత రాష్ట్ర సమితి -- రేకుంట సత్యవతి72136కాంగ్రెస్ -- కల్వాల పద్మావతి814

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- మాథెన పుష్పలీల20537కాంగ్రెస్ -- మిర్జా ఫజల్ బేగ్744భారత రాష్ట్ర సమితి -- వాకుల పొగుల26438కాంగ్రెస్ -- నెలికంటి రాము1720భారతీయ జనతా పార్టీ -- బుడిద శ్రీ హర్షవర్ధన్104839కాంగ్రెస్ -- తిప్పరపు మనస702భారత రాష్ట్ర సమితి -- నంతాబాద్ హిందూజ25740భారత రాష్ట్ర సమితి -- కాజంపురం జయప్రద803కాంగ్రెస్ -- అదేపు తారా28741భారత కమ్యూనిస్టు పార్టీ -- మార్కాపురి సూర్య1043కాంగ్రెస్ -- బంగి అనిల్ కుమార్11942కాంగ్రెస్ -- కావ్య పరపల్లి1551భారత రాష్ట్ర సమితి -- జంజర్ల మౌనిక

49543కాంగ్రెస్ -- దొంత శ్రీనివాస్589స్వతంత్ర -- బొబ్బిలి సతీష్ కుమార్

1154ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- కరవుల దాదిరాజు1454కాంగ్రెస్ -- గజుల కిరణ్26445కాంగ్రెస్ -- కౌటం drw1147భారత రాష్ట్ర సమితి -- దొమ్మెటి శ్రీనివాస్25946కాంగ్రెస్ -- మహంకాళి స్వామి1180స్వతంత్ర -- పొన్నాల శ్రీనివాస్47147కాంగ్రెస్ -- దాసరి సంబమూర్తి931భారత రాష్ట్ర సమితి -- మంచికట్ల దయాకర్45748కాంగ్రెస్ -- రేణుకుంట్ల నిర్మల దేవి620స్వతంత్ర -- మిట్టపెల్లి స్వప్న6949కాంగ్రెస్ -- సాగి సంతోష్ కుమార్713ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- రాజు నాగునూరి28550కాంగ్రెస్ -- దులికట్ట సతీష్922భారత రాష్ట్ర సమితి -- చల్లా రవీందర్ రెడ్డి33851భారత రాష్ట్ర సమితి -- అకరపు రేఖ

1016కాంగ్రెస్ -- గణముక్కుల మహాలక్ష్మి19652ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- చిదురాల నాగరాజు1028కాంగ్రెస్ -- బాల రాజకుమార్55053కాంగ్రెస్ -- గట్ల రమేష్938భారత రాష్ట్ర సమితి -- గుండా కిషన్15254కాంగ్రెస్ -- మొహమ్మద్ ముస్తఫా1028భారత రాష్ట్ర సమితి -- ఇనుముల సత్యనారాయణ12655భారత రాష్ట్ర సమితి -- కరక పద్మజ1044కాంగ్రెస్ -- బొంతల సుకన్య11856కాంగ్రెస్ -- కొమ్ము స్వప్న969భారత రాష్ట్ర సమితి -- చోప్పరి లలిత9057కాంగ్రెస్ -- పాత పెల్లి ఎల్లయ్యఎల్లయ్య833స్వతంత్ర -- రాజు గుండు19458భారత రాష్ట్ర సమితి -- మేకల సమ్మయ్య1072కాంగ్రెస్ -- మేకల హరికృష్ణ36259ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -- బాలసాని తిరుపతి770కాంగ్రెస్ -- ఖాజా సనా260భారత రాష్ట్ర సమితి -- మేకల శారద834కాంగ్రెస్ -- మోతిపాటి స్వప్న89 గెలుపొందారు.




# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

హైదరాబాద్,ఫిబ్రవరి13 తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు.

# రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

- రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్
- మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి13 భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణులు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

## కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

**పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా**



ఇస్లామాబాద్,ఫిబ్రవరి13 భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

## 19 నుంచి శుభముహూర్త కాలం

**ఎప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు**


కాకినాడ,ఫిబ్రవరి13 ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరుకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహూర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళ లాడనున్నాయి.

# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

### ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ

విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే




ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు.సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.

# మెగాస్టార్ మనవళ్లకు నామకరణం





### శివరామ్, అన్వీరదేవిగా వెల్లడించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నామని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.

## ఓటిటిలో కాదు..నేరుగా థియేటర్లకే

### మార్చి 6న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని విడుదల

నటుడు శివాజీ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల విషయంలో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. మొదట ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, చివరి నిమిషంలో థియేట్రికల్ రిలీజ్ వైపు మళ్లింది. ఈ చిత్రంలో శివాజీకి జోడీగా సీనియర్ నటి లయ నటించారు. ప్రారంభంగా ఈ సినిమానుఈటీవీ విన్ వేదికగా ఫిబ్రవరి 12 నుంచే స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రమోషన్లు కూడా నిర్వహించారు. అయితే ట్రైలర్‌కు వచ్చిన స్పందన, ప్రేక్షకుల ఆసక్తి దృష్ట్యా చిన్న తెరపై కాకుండా ముందుగా వెండితెరపైకి తీసుకురావాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'వచ్చే నెల 6న థియేటర్స్‌లో కలుద్దాం' అంటూ శివాజీ సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రేక్షకుల డిమాండ్ మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని రంజిన్ రాజ్ అందించారు. నటుడు, నిర్మాత బండ్ల గణేష్ ప్రత్యేకంగా 'పాయా పాయా' పాటను రూపొందించడం ఈ చిత్రానికి మరింత హైలైట్‌గా నిలిచింది.మొదట ఓటీటీ రిలీజ్‌గా ఎ÷–లాన్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్‌తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొనడంతో ఈ ట్విస్ట్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చిందని చెప్పాలి.




## ఓటిటిలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు




చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది.ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జి5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.

## రణ్‌వీర్ సింగ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు



బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చా యి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పని చేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణో య్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చ రించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టిని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. 'రణ్‌వీర్ సింగ్.. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లెయింట్ చేసినట్టున్నావు. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు.. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు..? వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టా÷–గ్గ÷ట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైమ్ ఉంది. హత్యలు మొదలయ్యేలోపే మేలుకో' అంటూ దుండగుడు తన ఆడియో సందేశంలో బెదిరిం చాడు. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని అన్నాడు.

## ఫిబ్రవరి 15న భారత్, పాక్ మ్యాచ్




టీ20 ప్రపంచ కప్ 2026 లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ దగ్గర పడుతోంది. కొన్ని రోజుల కిందటి వరకు భారత్, పాకిస్తాన్ లీగ్ మ్యాచ్ జరుగుతుందా లేదా అని అంతా టెన్షన్ పడ్డారు. కానీ పాక్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో పాక్ జట్టు భారత్‌తో మ్యాచ్ ఆడేందుకే చెప్పింది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. ఇది గ్రూప్-ఎ లో జరుగుతున్న లీగ్ మ్యాచ్, కానీ ఫైనల్ మ్యాచ్ కంటే దాయాది జట్ల పోరు తక్కువ కాదు. ఈసారి టీ20 ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక నిర్వహిస్తున్నాయి. భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్తాన్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేశారు. ఈ పరిస్థితిలో, భారత జట్టు తన మొదటి రెండు మ్యాచ్‌లను భారత్ వేదికగా ఆడింది. కానీ పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు టీమిండియా జట్టు శ్రీలంకకు వెళుతుంది. రెండు మ్యాచ్ లలో నెగ్గిన భారత్ ఆదివారం తమ మూడో మ్యాచులో పాక్‌తో తలపడుతుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తోంది. గెలిచిన రెండు మ్యాచ్‌లలో జట్టు కొన్ని లోపాలు కనిపించినా, తక్కువ సమయంలోనే వాటిని అధిగమించి ప్రత్యర్థి జట్లపై విజయాలు సాధించింది. బ్యాటింగ్‌లో దూకుడు, బౌలింగ్ అటాక్‌తో భారత్‌కు విజయాలు వస్తున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టు కప్పును నిలబెట్టుకునేలా కనిపిస్తోంది. ఫాస్ట్ బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ప్రభావం చూపుతారు. మరోవైపు పాకిస్తాన్ జట్టు కూడా కప్పు కొట్టాలని భావిస్తోంది. పాక్ జట్టు కూడా టోర్నీలో 2 మ్యాచ్‌లు గెలిచింది. కొత్త నాయకత్వంలో జట్టు సంయమనం, దూకుడు మధ్య బ్యాలెన్స్ చూపించింది. షాహీన్ అఫ్రిది, నసీమ్ షా ఫాస్ట్ బౌలింగ్ ప్రత్యర్థి జట్టుకు ఛాలెంజ్ విసురుతాయి. దాంతో ఆదివారం జరగనున్న భారత్, పాక్ మ్యాచ్ పై ఆసక్తి పెరుగుతోంది. కొలంబో పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలం. కనుక మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ల పాత్ర చాలా ముఖ్యం. ఒత్తిడిని తట్టుకుని మిడిల్ ఓవర్లు ఆడిన జట్టు విజయం సాధించవచ్చు. ప్రపంచ కప్‌లో భారత్ పైచేయి సాధించిందని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, పాకిస్తాన్ కూడా అంచనాలు లేకుండా బరిలోకి దిగి సంచనాలు చేస్తుందని తెలిసిందే. గ్రూప్ స్టేజీ నుంచి సూపర్ 8కు వెళ్లే జట్లు కూడా ఇవే. అయితే ఆ మ్యాచ్ నెగ్గిన టీం దాదాపుగా సూపర్-8 బెర్త్ కన్ఫామ్ చేసుకుంటుంది. భారత్, పాక్ జట్లు ఫిబ్రవరి 15న తలపడతాయి. టాస్ సాయంత్రం 6:30 గంటలకు వేయనుండగా, రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. క్రికెట్ ప్రేమికులు ఈ మెగా మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్‌లో లైవ్ చూడవచ్చు.

# రాజస్థాన్ రాయల్స్ కొత్త సారథిగా రియాన్ పరాగ్?!

రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఒక సంచలన నిర్ణయానికి సిద్ధమైంది. యువ ఆల్ రౌండర్ రియాన్ పరాగ్ జట్టు కొత్త కెప్టెన్‌గా నేడు అనగా ఫిబ్రవరి 13 సాయంత్రం నాటికి అధికారికంగా ఎంపిక కానున్నారు. యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా వంటి హేమాహేమీల పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ, జట్టు మేనేజ్‌మెంట్ పరాగ్ వైపు మొగ్గు చూపడం విశేషం. 2019లో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టినప్పటి నుండి రాజస్థాన్ రాయల్స్‌తోనే ఉన్న రియాన్ పరాగ్‌పై ఫ్రాంచైజీకి ఉన్న నమ్మకం మరోసారి నిరూపితమైంది. రాజస్థాన్ రాయల్స్ థింక్ ట్యాంక్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. కెప్టెన్సీ రేసులో స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, అనుభవజ్ఞుడైన రవీంద్ర జడేజా పేర్లు వినిపించినా.. ఫ్రాంచైజీతో పరాగ్‌కు ఉన్న సుదీర్ఘ అనుబంధం అతనికి ప్లస్ అయ్యింది. 2025





సీజన్ వేలానికి ముందు == పరాగ్‌ను ఏకంగా రూ.14 కోట్లకు రిటైన్ చేసుకుంది.గత సీజన్‌లో సంజు సామ్‌సన్ గాయపడినప్పుడు పరాగ్ స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించడం ఒక ముందస్తు సూచనగా నిలిచింది. స్వయంగా సామ్‌సన్ కూడా భవిష్యత్తు నాయకత్వం గురించి గతంలోనే స్పష్టతనిచ్చారు. “నేను ఎప్పటికీ కెప్టెన్‌గా ఉండలేను, భవిష్యత్తు కోసం ఎవరైనా సిద్ధం కావాలి. రియాన్ పరాగ్ జట్టును నడిపించగలడని మేము నమ్ముతున్నాము” అని సామ్‌సన్ 2025లో పేర్కొన్నారు. రియాన్ పరాగ్ కెరీర్‌లో 2024 సీజన్ ఒక మైలురాయిగా నిలిచింది. 16 మ్యాచ్‌ల్లో 52.09 సగటుతో, 149.22 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో అతని అద్భుత ఫామ్ కారణంగా అదే ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20, వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించనున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రియాన్ పరాగ్ రికార్డు సృష్టించబోతున్నాడు. 2008లో దివంగత షేన్ వార్న్ సారథ్యంలో మొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత, మళ్లీ ట్రోఫీని ముద్దాడని రాయల్స్.. పరాగ్ నేతృత్వంలో ఆ నిరీక్షణకు ముగింపు పలకాలని ఆశిస్తోంది. గత సీజన్‌లో సంజు సామ్‌సన్ గాయపడినప్పుడు పరాగ్ స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించడం ఒక ముందస్తు సూచనగా నిలిచింది. స్వయంగా సామ్‌సన్ కూడా భవిష్యత్తు నాయకత్వం గురించి గతంలోనే స్పష్టతనిచ్చారు. “నేను ఎప్పటికీ కెప్టెన్‌గా ఉండలేను, భవిష్యత్తు కోసం ఎవరైనా సిద్ధం కావాలి. రియాన్ పరాగ్ జట్టును నడిపించగలడని మేము నమ్ముతున్నాము” అని సామ్‌సన్ 2025లో పేర్కొన్నారు. రియాన్ పరాగ్ కెరీర్‌లో 2024 సీజన్ ఒక మైలురాయిగా నిలిచింది. 16 మ్యాచ్‌ల్లో 52.09 సగటుతో, 149.22 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో అతని అద్భుత ఫామ్ కారణంగా అదే ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20, వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించనున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రియాన్ పరాగ్ రికార్డు సృష్టించబోతున్నాడు. 2008లో దివంగత షేన్ వార్న్ సారథ్యంలో మొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత, మళ్లీ ట్రోఫీని ముద్దాడని రాయల్స్.. పరాగ్ నేతృత్వంలో ఆ నిరీక్షణకు ముగింపు పలకాలని ఆశిస్తోంది.

# ఆసీస్‌కు షాకిచ్చిన జింబాబ్వే

## 23 పరుగుల తేడాతో విజయం



టీ20 వరల్డ్‌కప్‌లో సంచలన విజయం నమోదైంది. పటిష్ఠమైన ఆస్ట్రేలియాకు పసికూన జింబాబ్వే షాకిచ్చింది. కొలంబో వేదికగా శుక్రవారం ఆసీస్?తో జరిగిన మ్యాచ్?లో జింబాబ్వే 23 పరుగుల తేడాతో విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. 170 పరుగుల ఛేదనలో ఆసీస్ 19.3 ఓవర్లలో 146 పరుగులకే పరిమితమైంది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ 4, బ్రాడ్ ఇవాన్స్ 3, మసకజ్జా, ర్యాన్ బ్లర్ తలో వికెట్ దక్కించుకున్నారు.170 పరుగుల ఛేదనలో కంగారూలకు పవర్? ప్లేలోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. జింబాబ్వే బౌలర్ల దాటికి ఆసీస్ బ్యాటర్లు నిలవలేకపోయారు. రెండో ఓవర్ తొలి బంతికే జోష్ ఇంగ్లిష్ (8 పరుగులు)ను ముజర్బానీ ఔట్ చేసి జింబాబ్వేకు తొలి బ్రేక్ ఇచ్చాడు. అనంతరం స్వల్ప వ్యధిలోనే కామెరూన్ గ్రీన్ (0), టిమ్ డేవిడ్ (0), ట్రావిస్ హెడ్ (17 పరుగులు) పెవిలియన్?కు చేరారు. దీంతో 4.3 ఓవర్లకే ఆసీస్ 29-4తో నిలిచింది. ఇలా పవర్ ప్లేలోనే పీకల్లోతు కష్టాల్లో మునిగిన ఆసీస్?ను గ్లెన్ మ్యాక్స్?వెల్ (31 పరుగులు), మ్యాట్ రెన్?షా (65 పరుగులు, 44 బంతుల్లో) ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఇంకో వికెట్ పడకుండా జాగ్రత్తగా



ఆడుతూ స్కోర్ బోర్డును నడింపించారు. ఐదో వికెట్?కు 75 పరుగులు జోడించారు. క్రీజులో మ్యాక్సీ- రెన్?షా ఉండడంతో ఆసీస్ విజయంపై అనుమానాల్లేవ్. కానీ 15వ ఓవర్లో ర్యాన్ బర్ల్ జింబాబ్వేకు బ్రేక్ ఇచ్చాడు. అతడు క్రీజులో కుదురుకున్న మ్యాక్స్?వెల్?ను ఔట్ చేశాడు. ఆ తర్వతి ఓవర్లోనే కొత్త బ్యాటర్ మార్కస్ స్టాయినిస్ (6)ను మసకజ్జా పెవిలియన్ చేర్చాడు. దీంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. జింబాబ్వే విజయంపై ఆశలు చిగురించాయి. కానీ క్రీజులో రెన్?షా ఉండడంతో అటు ఆసీస్ కాస్త ధైర్యంగానే ఉంది. అయితే కంగారూలపై పైచేయి సాధించేందుకు జింబాబ్వేకు ఎంతో సమయం పట్టలేదు. పట్టువీడకుండా పోరాడిన జింబాబ్వే చివర్లోనూ వరుస వికెట్లు కూల్చి సంచలన విజయం నమోదు చేసింది. ఆసీస్ చివరి ఆరు వికెట్లను 40 పరుగులు వ్యవధిలోనే కోల్పోయింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 169 పరుగులు చేసింది. బ్రియాన్ బెనెట్ (64 పరుగులులి) హాఫ్ సెంచరీతో రాణించగా, మరుమాని (35 పరుగులు), ర్యాన్ బ్లర్ (35 పరుగులు), సికిందర్ రజా (25 పరుగులు) ఆకట్టుకున్నారు. ఆసీస్ బౌలర్లలో స్టానియిస్, గ్రీన్ చెరో 1 వికెట్ పడగొట్టారు. టీ20 వరల్డ్?కప్?లో ఆసీస్?కు షాకివ్వడం జింబాబ్వేకు ఇది రెండోసారి కావడం విశేషం. ఇప్పటిదాకా పొట్టికప్పులో ఆసీస్?తో రెండుసార్లు తలపడగా రెండుసార్లూ జింబాబ్వేనే నెగ్గింది. ఇంతకుముందు 2007 వరల్డ్?కప్?లో కంగారూ జట్టుపై జింబాబ్వే నెగ్గింది. అలా టీ20 ప్రపంచకప్?లో ఆస్ట్రేలియాపై 100 శాతం స్ట్రైక్? రేట్?తో విజయాలు సాధించిన ఏకైక టీమ్?గా జింబాబ్వే రికార్డ్ సృష్టించింది. కాగా, ఈ మ్యాచ్?లో ముజర్బాని 4 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడు టీ20ల్లో 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు పూర్తి చేసిన మూడో బౌలర్?గా ఘనత సాధించాడు.

# రోహిత్ రికార్డు సమం చేసిన ఇషాన్



టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా కుర్రాడు ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఈ వికెట్ కీపర్ బ్యాటర్ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. స్టేడియం నలుమూలలా సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడుతూ నమీబియా బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్న ఇషాన్, ఓవరాల్‌గా 24 బంతుల్లో 61 పరుగులు చేసి భారత్‌కు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో హైలైట్ ఏదైనా ఉందంటే అది పవర్‌ప్లే చివరి ఓవరే. నమీబియా బౌలర్ జేజే స్మిత్ వేసిన ఆ ఓవర్‌లో ఇషాన్ కిషన్ పూనకం వచ్చినట్లు ఆడాడు. మొదటి బంతి డాట్ అయినప్పటికీ, ఆ తర్వాత వరుసగా నాలుగు బంతులను సిక్సర్లుగా మలిచాడు. చివరి బంతికి ఫోర్ కొట్టి మొత్తం ఆ ఓవర్‌లో 28 పరుగులు పిండుకున్నాడు. దీనితో టీ20 ప్రపంచకప్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ శర్మ (2024 వరల్డ్ కప్) రికార్డును ఇషాన్ సమం చేశాడు. ఈ జాబితాలో 36 పరుగులతో యువరాజ్ సింగ్ (2007) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో 250 పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. కేవలం 20 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసుకున్న అతను, మొత్తం ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు బాదాడు. ఓపెనర్‌గా వచ్చి పవర్‌ప్లేలోనే జట్టు స్కోరును వందకు చేరువ చేయడం వల్ల భారత్‌కు తిరుగులేని ఆధిపత్యం లభించింది. పవర్‌ప్లేను ఎలా వాడుకోవాలో ఇషాన్ తన ఇన్నింగ్స్ ద్వారా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. నిజానికి ఇషాన్ కిషన్ గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. క్రమశిక్షణ చర్యలు, ఫామ్ లేమి వంటి కారణాలతో సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టారు. అయితే పట్టువదలని విక్రమార్కుడిలా దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి మళ్లీ నేషనల్ టీంలోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చిన ఇషాన్, ఇప్పుడు వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలో సత్తా చాటడం విశేషం. టీమిండియా టాప్ ఆర్డర్‌లో ఇలాంటి అగ్రెసివ్ బ్యాటర్ ఉండటం జట్టుకు కొండంత బలాన్నిస్తోంది. సూపర్ 8 దిశగా సాగుతున్న భారత్‌కు ఇషాన్ ఫామ్ చాలా ముఖ్యం. నమీబియా వంటి చిన్న జట్లపైనే కాకుండా పెద్ద జట్లపై కూడా ఇలాగే ఆడితే భారత్ రెండోసారి టీ20 కప్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు.

# ఆస్ట్రేలియా వీధుల్లో కూర్చున్న పాకిస్తాన్ హాకీ జట్టు!

పాకిస్తాన్‌కి చెందిన హాకీ జట్టు ఆస్ట్రేలియాలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. హోటల్ బిల్లు చెల్లించలేక దీనమైన పరిస్థితుల్లో వీధుల్లో జట్టు కూర్చోవలసి వచ్చింది. ప్రో లీగ్ రెండవ లెగ్ సందర్భంగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. జట్టు దగ్గర తగినంత డబ్బు లేకపోవడం కారణంగా.. టీంకు టీమే వీధుల్లో కూర్చోవాల్సిన పరిస్థితి ఎదురయింది. అయితే వారు అక్కడ అటు ఇటు తిరుగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కొన్ని వర్గాల సమాచారం ప్రకారం.. పాకిస్తాన్ హాకీ జట్టుకు సంబంధించిన వారంతా ఫోర్ స్టార్ హోటల్లో బస.. అయితే పాకిస్తాన్ హాకీ జట్టుకు సంబంధించిన అధికారులు, పాకిస్తాన్ స్పోర్ట్స్ బోర్డ్ హోటల్ కోసం ప్రత్యేకమైన అడ్వాన్స్ ను చెల్లించినట్లు కూడా హాకీ జట్టుకు పేర్కొంది. అయితే, జట్టులో ఉన్న సభ్యులందరూ కాన్‌బెర్రా చేరుకున్న తర్వాత.. హోటల్ రిసెప్షన్ లో వారికి కేటాయించిన రూముల సమాచారాన్ని అడగ్గా...హోటల్ అధికారులు పాకిస్తాన్ ప్రభుత్వం ఎలాంటి బుకింగ్ చేయలేదని.. అలాగే అడ్వాన్స్ చెల్లించలేదని స్పష్టం చేశారు.. దీంతో వెంటనే అక్కడే ఉన్న పాకిస్తాన్ హాకీ జట్టు ప్రధాన కోచ్ తాహిర్ జమాన్ పాకిస్తాన్ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించాడు. కానీ నిధుల కోరత కారణంగా.. గంటలు గడిచిన వారు పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు పొందలేకపోయారు.. ఎంతో దూరం ప్రయాణం చేసి వచ్చిన పాకిస్తాన్ హాకీ జట్టుకు విశ్రాంతి లేకపోవడం, తినడానికి తిండి లేకపోవడం, ఉండడానికి చోటు లేకపోవడం వంటి సమస్యలు వచ్చాయి. అంతేకాకుండా వారు అక్కడి నుంచి ఓ చిన్న హోటల్‌కి వెళ్లారు.. అక్కడ ఒక్క గదిలోనే దాదాపు ముగ్గురు నుంచి నలుగురు ప్లేయర్స్ ఉండాల్సి వచ్చిందని సమాచారం. ఆ మరుసటి రోజు వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో మైదానానికి తిరిగి రావాల్సి వచ్చిందని తెలుస్తోంది. అక్కడ ఆస్ట్రేలియా చేతిలో 2-3 తేడాతో ఓడిపోయారు.. పాకిస్తాన్ హాకీ జట్టు అన్ని విధాల సంక్షోభంలో ఉన్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా తో పాటు జర్మనీ వంటి అగ్ర జట్ల కంటే ఈ జట్టు నిరంతరం వెనకబడుతూ వస్తోంది. ఇప్పటికే ఈ జట్టు రోలీ గుళ్లో ఆరు మ్యాచ్లో ఓడిపోయిన సంగతి తెలిసిందే.. కానీ కాన్‌బెర్రాలో జరిగిన సంఘటన ఆట కంటే ప్రభుత్వ వైఫల్యమే ఎక్కువగా కనిపిస్తోంది. హాకీ జట్టుకు సంబంధించిన అందరూ ప్లేయర్స్ అవమానాన్ని ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. అర్జెంటీనాలో జరిగిన ప్రో లీగ్ సమయంలో కూడా వీరు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609